9న సీఎం రేవంత్‌రెడ్డి మేడ్చల్‌కు రాక ..

మేడ్చల్, మార్చి6(నమస్తే తెలంగాణ): ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడ్చల్‌కు రానున్నారు. డ్వాక్రా మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనన్నున్నారు. దీనికి సంబంధించి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో ఐటీ టవర్‌కు కేటాయించిన స్థలాన్ని అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నందున ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికా రులు, పోలీసు ఉన్నతాధికారులు కలెక్టర్‌తో కలిసి ఉన్నారు.

తైబజార్ వేలం రూ. 24.16లక్షలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6 : దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్ వేలం రూ. 24 లక్షల 16 వేలకు చింత అనురాధ దక్కించుకున్నారని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన తైబజార్ వేలం నిర్వహించారు. తైబజార్ వేలంలో నలుగురు పాల్గొనగా అధిక మొత్తంలో అనురాధ తైబజార్‌ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు

బోడుప్పల్, మార్చి6 : మహాశివ రాత్రి ఉత్సవ వేడుకలకు బోడుప్పల్ మాతానిషాంభికా దేవి ఆలయంలో అన్ని ఏర్పాటు పూర్తయ్యాయని ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీనివాస్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో ఉదయం నుంచి పూజలు నిర్వహించనున్నట్లు తెలినారు.

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మహిళలు

అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి ధర్నాలో పాల్గొన్న శ్రేణులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి
- ఫీజు వసూల్‌పై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన, ధర్నా
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, శ్రేణులు

ఉప్పల్/మల్కాజిగిరి, మార్చి 6 : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఉప్పల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిలుఅన్నారు.ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై బుధవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి, అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మర్రి ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన, ధర్నా కార్యక్రమాలకు పలువురు కార్పొరేటర్లు, నేతలు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరైనారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ధరించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌పై ప్రభుత్వం విధించిన ఫీజును ఉపసంహరించుకోవాలని, ఉచితంగా దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజల హక్కుల రక్షణ కోసం బీఆర్ఎస్‌పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల నుంచి ఫీజులు వసూలు చేయడం దారుణమన్నారు. ఎల్ఆర్ఎస్‌పై మాటతప్పిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలన్నారు. పేద కుటుంబాలపై భారం మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి నిరసన తప్పదన్నారు. మోసం చేసిన పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. ఉప్పల్‌లో జరిగిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి,సాయిజెన్ శేఖ ర్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, నేతలు, అలాగే అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, మురుగేశ్, వెంకన్న, అనిల్‌కిశోర్, రాముయాదవ్, జీకే హన్మంతరావు, పరమేశ్, శ్రీధర్‌గౌడ్, రాజేష్ కన్న, ఖలీల్, సయ్యద్ మోసిన్, చంద్రశేఖర్, వీఎన్ రాజు, శోభన్‌బాబు, శ్రీనివాస్ రెడ్డి, గౌలికర్ దినేష్, ప్రభాకర్, సూరి, గుప్తా, సరిత, సులోచన, నిర్మలపాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట..

నేరేడ్‌మెట్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు నిరసనగా బుధవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల రాముయాదవ్, నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

కండ్లకోయలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, మార్చి 6: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉమా మహేశ్వరస్వామి విగ్రహంతోపాటు రాముడు, సీత, నవగ్రహాల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం, యజ్ఞం జరిపారు. ఈ మహోత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత శ్రీరామరాజు, ఝాన్సీ, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, పెంటయ్య, వీణ సురేందర్ గౌడ్, హంసరాణి, నాయకులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజు, హంసరాజ్, తదితరులు పాల్గొన్నారు.

స్ఫటిక లింగేశ్వరస్వామి ఆలయంలో..

ఘట్‌కేసర్: పోచారంలోని స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డి,ఆలయ ధర్మకర్త బద్రీనా రాయణ గౌడ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి, బాలాజీనగర్‌లోని శ్రీ వరాల మల్లన్న ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్‌కావ్య, తదితరులు హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, సీనియర్ నాయకులు మెట్టు వెంకన్న, ప్రసాద్, అశోక్‌యాదవ్, నర్సింహాయాదవ్, సతీష్‌యాదవ్, రమేశ్‌యాదవ్, కృష్ణయాదవ్ , కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర జంగయ్యయాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, తదితరులు హాజరయ్యారు.

రైల్వే స్థలాల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి, మార్చి 6: రైల్వే స్థలాల్లో డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే.. హైదరాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో రైల్వే డీన్ ఇంజినీర్ ముత్యాల నాయుడు, డీఎం లోకేష్ విష్ణోయ్‌లను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని శ్రీనగర్‌కాలనీ, బొల్లారం బజార్ రైల్వే ట్రాక్ వద్ద కొత్త బస్తీ ఆర్‌యూబీ డ్రైనేజీ, మౌలాలి ఇండస్ట్రియల్ ఏరియా శ్రీనగర్‌కాలనీలో గల పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాలతోపాటు మురుగునీరు పారడానికి రైల్వే స్థలం గుండా 450ఎంఎండై ఆర్‌సీసీ పైపులైన్ నాలాను లాలాపేట నాలాలో కలిపేలాగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈలు సురేశ్, రేణుక, డీఈలు రామచందర్ సుదర్శన్, కార్తిక్, ఏఈలు సాయికృష్ణ, రవళి, ఐలా మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన మహీంద్రా మూట్ కోర్టు పోటీలు..

జూబ్లీహిల్స్,మార్చి6 : మహీంద్రా యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో జరిగిన తొలి అంతర్జాతీయ మూట్ కోర్టు పోటీలు విజయవంతంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్‌రెడ్డి, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా 24 న్యాయ కళాశాలలు పాల్గొన్న ఈ పోటీలో రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ, లక్నో ప్రథమ స్థానంతో రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకుంది. జబల్‌పూర్‌లోని ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ రన్నరప్‌గా నిలిచింది. ముఖ్య అతిథిగా కేరళ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహమ్మద్ ముస్తాక్, జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ పి.మాధవి దేవి, ప్రొఫెసర్ జివి. రెడ్డి, డాక్టర్ రావు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా యూనివర్సిటీ వీసీ డాక్టర్ యాజులు, డీన్ డాక్టర్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన..

మేడ్చల్, మార్చి 6 : మేడ్చల్ పట్టణ పరిదిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాన్ని బుధవారం మండల విద్యాధికారి వసంతకుమారి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను సీఎస్‌లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పట్టణ పరిధిలో ని ఎస్ఎస్‌జీ స్కూల్, డబిల్‌పూర్ గ్రామ పరిధిలోని నాగ్రీన్ పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు

శామీర్‌పేట, మార్చి 6: తూంకుంట మున్సిపాలిటీలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వెంకట గోపాల్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ కేంద్రంలో గృహజ్యోతి, మహాలక్ష్మి ఆర్జీల్లో తప్పులు సరి చేసుకోవడానికి వీలుగా ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూకి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి 6: ఇంటర్వ్యూ ఉందని వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని న్యూ బాలాజీనగర్‌లో కళానిధి, భార్య అపర్ణ, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 4న కళానిధి ఇంటర్వ్యూ ఉందని బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న అరుణోదయ నాటిక ప్రదర్శన ..

మల్లాపూర్, మార్చి 6 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో రాధ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా అరుణోదయం సందేశాత్మక నాటిక ప్రదర్శనను బుధవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ప్రదర్శించారు. రచన, నటన, నిర్వహణ, దర్శకత్వం వహించిన రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటిక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో నటీ నటులు ఐరేని రమేష్ గౌడ్, మాడుగుల కృష్ణమోహన్, జి. మను ప్రియ, ఎం.వి.ఎస్ ఫణిందర్, రామాయణం సత్యనారాయణ, ఎం.వి సాయి పవన్, దొంతి జంగయ్యగౌడ్, అరవింద్‌రాజ్, పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

శామీర్‌పేట, మార్చి 6 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యమని జీవీకే ఈఎంఆర్ఐ ఆస్పత్రి డాక్టర్ శ్రావణి, మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట గాంధీ విగ్రహం వద్ద జీవీకే ఈఎంఆర్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో అంజు ఐ కేర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, హరగోపాల్, జాఫర్, వజ్జల శశాంత్, గురుప్రసాద్, దుర్గయ్య, మల్లేశ్‌గౌడ్, వెంకటేష్, శ్రావణ్, జీవీకే ఈఎంఆర్ఐ డాక్టర్ సుజన్, విజయ్‌రాజ్, సిబ్బంది రాజేశ్, రమేశ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మహిళలకు సమానత్వం:గవర్నర్

మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

జవహర్‌నగర్, మార్చి 6: చదువుతోనే మహిళలకు సమానత్వం సిద్ధిస్తుందని, ప్రతి రంగంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ ముందుకుసాగుతున్నారని, మహిళల్ని గౌరవించే దేశం... భారత దేశం కావడం అదృష్టంగా భావిస్తున్నానని, దేశంలోని అత్యున్నత స్థానంలో మహిళామణులు రాణించడం అభినందనీయమని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో రాచకొండ కమిషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మహిళగా జన్మించడం అదృష్టమని, పురుషులు వారి జీతంలో మహిళలు లేకుండా మనుగడ సాధించలేరని, మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ , రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ మల్కాజిగిరి పద్మజా , డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ మహేశ్వరం సునీతారెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, బాలివుడ్ నటి తనాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటేష్, జనరల్ సెక్రటరీ సతీశ్ వడ్లమాని, కోశాధికారి గగన్ కోహ్లి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రితో పాటు పలువురు విద్యార్థులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యం

మూడుచింతలపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం, రైతులు, అధికారులు

శామీర్‌పేట, మార్చి 6 : రైతులకు ఆధునిక, సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 110 మంది రైతులకు శ్రవణ, దృశ్య విధానంతో అవగాహన కల్పించడం కోసం మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి రైతు వేదికను ఎంపిక చేసుకుని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దృశ్య, శ్రవణ విధానంతో రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన, ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఈ వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అఖిలేశ్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ మేరిరేఖ, ఏడీఏ వెంకట్‌రాంరెడ్డి, వజ్రేష్‌యాదవ్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలను గడువులోపు పరిష్కరించాలి

ఘట్‌కేసర్ తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి

ఘట్‌కేసర్,మార్చి 6: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ధరణి దరఖాస్తుల సమస్యలను గడువులోపు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి అన్నారు. బుధవారం ఘట్‌కేసర్ మండల తాసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్‌లో ధరణి దరఖాస్తుల సమస్యల పరిష్కార విధానాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఘట్‌కేసర్‌లో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి..దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించి, అధికారులకు, ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లో నిర్దేశిత సమయంలోగా ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

చలివేంద్రం ఏర్పాటు

శామీర్‌పేట, మార్చి 6 : తుర్కపల్లి గ్రామానికి చెందిన దాసరి ముత్యాలు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు తుర్కపల్లి గ్రామ ప్రధాన రోడ్డు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. దాసరి రవి, బి.నర్సింహారెడ్డి, అనిల్, విజయ్ ముదిరాజ్, వీరేశ్, భిక్షపతి, పాల్గొన్నారు.

ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీగా శ్రీనివాస్‌రావు

ఉప్పల్,మార్చి6: ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీగా శ్రీనివాస్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఉప్పల్‌జోన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు.నిబంధనలను పా టిస్తూ, ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావుకుఅధికారులు, సిబ్బం ది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 6 : ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిల్లా భూగర్భ జల అధికారి రేవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ ఏడు 2.48 మీ.లు సరాసరి నీటి మట్టం తగ్గడం జరిగిందని, రైతులు పంట మార్పిడి అవలంబించాలని సూచించారు. బోరు బావుల నిర్మాణానికి అనుమతి తీసుకోవాలని, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు.

ఆటోయూనియన్ ఉప్పల్ నూతన కార్యవర్గం

ఉప్పల్, మార్చి6: వైఎంఎస్ఎస్‌పి ఉప్పల్ టూ ఎల్బీనగర్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా చిలుకల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా మాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ రమేశ్, సహాయ కార్యదర్శిగా పెరుమల్ల రమేశ్, కోశాధికారిగా నామ రఘుపతి, ప్రచార కార్యదర్శిగా కట్ట జంగయ్య, ఆర్గనైజర్‌గా పోకల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

కార్మికుల నిరసన..

బోడుప్పల్, మార్చి 6: వాటర్‌మెన్‌ల జీతాలపెంపుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బోడుప్పల్ వాటర్‌మెన్‌లు ఆరోపించారు. నగర పరిధిలోని 28 డివిజన్‌ల పరిధిలో 38 మంది తాగునీటిని సరఫరాలో విధులు నిర్వహిస్తున్నారు. జీతాలు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వారు నిరసనకు దిగారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రజలకు తాగునీటి సరఫరా నిలిపివేయడం పట్ల మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటా: ఎమ్మెల్యే

రామంతాపూర్,మార్చి 6 : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు ముందుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం రామంతాపూర్ డివిజన్‌లోని శారదానగర్, గోఖలేనగర్ ప్రాంతాల్లో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లోనా ణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వర్‌రావు, ముస్తాక్, నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రాజ్‌యాదవ్, కొప్పునర్సింగ్‌రావు, సూరంశంకర్, బోసాని పవన్‌కుమార్, ప్రశాంత్‌గౌడ్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, ఆనంద్, టోని, శ్రీనివాస్‌రెడ్డి, స్వప్నా, లక్ష్మి, సబితా పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

రామంతాపూర్ డివిజన్‌లోని డీమార్టు పక్కన లైన్, మెట్ల గల్లీ నుంచి 450 డయా పైప్‌లైన్ వేయాలని, భవానీ నగర్ కమిటీ హాల్ షెడ్డు నిర్మాణం , సత్యానగర్, రవీంద్రనగర్, లక్ష్మికాంత్‌నగర్ కాలనీల్లో యూజీడీ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. అదే విధంగా సాయికృష్ణాకాలనీలో వీధినంబర్ 3,4లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాక్, పసుల ప్రభాకర్‌రెడ్డి, సూరంశంకర్, పవన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆఫిల్‌సేను, జేసీబీ రాజు, మహిళానాయకురాలు స్వప్న,లక్ష్మి, సబితా, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ భవానీ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

రామంతాపూర్ చిన్న చెరువులో నిర్మించిన గంగా భవానీ దేవాలయంలో బుధవారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, ముఠాగోపాల్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ధీటి మల్లయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షుడు పూస సత్తయ్య ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, దేవాలయం ప్రతినిధులు కాపర్తి మోహనకృష్ణ, శ్రీనివాస్, కిష్టయ్య, బాల్‌రాజు, వెంకటేష్, గంగాధర్ పాల్గొన్నారు.

కీసర బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- స్వామివారికి వేదపండితుల పూజలు
- భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి..
- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో పూజలు చేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ దంపతులు

కీసర, మార్చి 6: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ దంపతులు, వేదపండితులు మారుతీ సత్యనారాయణశర్మ, బలరామశర్మ, రవిశర్మ, వీరేశంశర్మ, సాయిశర్మలు స్వామివారికి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ఋత్విక్ వరణం, అఖండ జ్యోతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ దంపతులు యాగశాల ప్రవేశం చేశారు.

అన్ని ఏర్పాట్ల చేశాం..

బ్రహ్మోత్సవాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి వేదపండితులచేత ఆశీర్వచనం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నారాయణశర్మ, రమేశ్‌శర్మ, వెంకటేష్, ఉమాపతిశర్మ, ఆలయ ధర్మకర్తలు బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగయ్యయాదవ్, ముత్యంరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, మణికంఠ ముదిరాజ్, బీఆర్ఎస్ నేతలు వెంకటేష్ ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్కారం

బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యం నిర్వహణకు సహకరిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యంను జిల్లా డీఎల్‌పీఓ సాంబరెడి, ఎంపీడీవో గ్యామ, ఎంపీవో వినూత్నరెడ్డిలు శాలువాతో సత్కరించారు. జాతరకు 75 డ్రమ్ములు, 21 క్వింటాళ్ల బియ్యంను విరాళంగా అందజేశారు.

పారిశ్రామికవాడల అభివృద్ధే లక్ష్యం

చర్లపల్లి, మార్చి 6 : రాష్ట్రంలోని పారిశ్రామికవాడల అభివృద్ధే లక్ష్యంగా టీఎస్ఐఐసీ పనిచేస్తుందని రాష్ట్ర టీఎస్ఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో ఐలా ఆధ్వర్యంలో అత్యాధునిక హంగులతో నాలుగు కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ పార్కును బుధవారం టీఎస్ఐఐసీ సీఈఓ మధుసూదన్, చీఫ్ ఇంజినీర్ శ్యాంసుందర్, టీఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ రోషిరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించి.. పార్కులో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవి, టీఎస్ఐఐసీ అధికారి వినోద్‌కుమార్, ఐలా కమిషనర్లు తుల్చానాయక్, ఉమామహేశ్వర్‌రావు, సీఐఏ అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, ఐలా కార్యదర్శి అంబటి వెంకటేశ్వర్‌రెడ్డి, టీఐఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మిరుపాల గోపాల్ రావు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

– చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐఏ భవనం, ఆడిటోరియంలో సీఐఏ, ఎంఎస్ఎంఈ 2024 ఎక్స్‌పోను టీఎస్ఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీఎస్ఐఐసీ సీఈఓ మధుసూదన్, చీఫ్ ఇంజినీర్ శ్యాంసుందర్, టీఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవిలు సందర్శించారు.

గంజాయి పట్టివేత

ఘట్‌కేసర్, మార్చి 6: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో 3.5కిలోల గంజాయిని జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఇద్దరు బీటెక్ విద్యార్థులు అరకు నుంచి గంజాయి తీసుకువచ్చి ఇక్కడి ఇంజినీరింగ్ విద్యార్థులకు అమ్ముతున్నారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు అన్నోజిగూడలోని ఓ అపార్టుమెంట్‌లో గంజాయిని పట్టుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

CAUTION NOTICE

The Public in general and the BANKS in particular are hereby informed that my Client Mr. Irukulla Madan Mohan, S/o. Late Sri Rajalingam, Occ: Retd. Supt. Engineer, R/o. H.No: 9-7-211/17, Green View Enclave, Near Manasarovar Heights, Hasmathpet, Secunderabad-9 is the absolute owner and possessor of the property viz., One HIG Flat in Block No. A15, Flat No. 304 in 3rd Floor, admeasuring 1400 Sq.feet in Sy.No. 2 Part and 10 Part of Pocharam Village at A.P. Housing Board Singapore class Township at Pochara, along with undivided share in land of 49.70 Sq.yards out of a total block area of 1420 Sq.yards having purchased the same under a Registered Sale Deed Dated 01-02-2006 vide document No. 1504 of 2006 (SRO Ghatkesar).

My client states that, while so, on 22-02-2024 he Lost the **Original** Registered Sale Deed Dated 01-02-2006 vide Document No. 1504 of 2006 (SRO Ghatkesar) while he was going towards Indian Oil Petrol Pump, Kanajiguda as a Pillion rider with his friend. After making all efforts to trace the same he gave a Police Complaint to the Alwal Police Station, Alwal vide e-seva acknowledgment No. 15202602241549002942, Dated 26-02-2024.

My client reasonable apprehends that the said Document viz., Registered Sale Deed Dated 01-02-2006 vide Document No. 1504 of 2006 (SRO Ghatkesar) might be misused by any miscreants by creating any charge on the above said property or sell it by way of impersonation. **The Public in general and the BANKS in particular are hereby INFORMED AND CAUTIONED that no person or institution shall deal with the said Document and that they shall be, at their costs and consequences, dealing with the said Document and my client shall not in any manner be responsible for the consequences arising out of dealing with the said Document.**

Hence be informed and cautioned.

Sd/- **Mr. L. Ravi Kumar,** Advocate
607, Karan Center, Park Lane Cross,
Secunderabad-3, **Ph: 9885112112.**

PUBLIC NOTICE

NOTICE IS HEREBY GIVEN to all concerned that KAPPERA KISTAIAH, S/O KAPPERA BALSHATTI, expired on 12-04-2018, leaving behind the following legal heirs/family members: KAPPERA HAMSAMMA (Wife), SADULA MANASA (Daughter), KAPPERA JANGAIAH (Son), and KAPPERA LAVANYA (Daughter). It is hereby declared that apart from the aforementioned individuals, there are no other legal heirs or family members to the deceased person. Further details regarding the estate of the deceased are as follows: Open Plot No. 60, admeasuring 266.66 Sq. yards or 222.926 sq. Mtrs in Survey No. 1097, Block No. 04, Opposite Railway Station Residential area, Medchal, T.S. All concerned parties are hereby informed to bring forward any claims or objections, if any, with respect to the aforementioned property and legal heirs within 7 days from the date of publication of this notice.

Sd/-**SIDDARTH PATHIPAKA**
Advocate
Flat No. 101, RK Mansion, RK Nagar, Beside MLA Camp Office, Med-Malkajgiri, T.S-500047.
Cell:9703564474